### తుమ్మలపల్లి లో భక్తి శ్రద్ధలతో

# అగ్ని గుండాల కార్యక్రమం





చండూర్ మార్చి 17 (సూర్య టుడే):
చండూర్ మండలం తుమ్మలపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం రోజు తెల్లవారుజామున తెల్లవారుజామున అగ్ని గుండాల కార్యక్రమం ను వీక్షించడానికి వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి వారి కుటుంబంలో ఉండే బాధలు, దుఃఖాలు తొలగిపోవాలని శ్రీ రామలింగేశ్వర స్వామి ని స్మరిస్తూ నిప్పుల గుండం దాటుతూ శివనామస్మరిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో అగ్ని గుండాల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ గన్ రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి నాగిరెడ్డి, దేవాలయం కమిటీ ఇన్స్పెక్టర్ సుమతి, అర్చకులు కారువంగా నర్సింహ శర్మ, తిరుపతయ్య శర్మ, శంకర్ శర్మ, గిరి ప్రసాద్ శర్మ, హరి ప్రసాద్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలు, యువకులు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.